క్లుప్తంగా

ఎమ్మెల్యేకు వినతి

నల్లగొండ టౌన్ : పట్టణంలోని 11వ వార్డు పరిధిలోని కతాల్‌గూడెం, మామిళ్లగూడెం నుంచి రాజీవ్ గృహకల్ప వరకు సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మించాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కతాల్‌గూడెం శ్మశానవాటికకు ప్రహరీ కోసం నిధులు కేటాయించాలన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో దండెంపల్లి సత్తయ్య, సరోజ, భూతం అరుణ, చంద్రయ్య, యాదయ్య, మారయ్య, కళమ్మ, నర్సింహ ఉన్నారు.

అంగన్‌వాడీ ఆయా నియామకం

మునుగోడు : మండల కేంద్రంలోని లక్ష్మీదేవిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా అదే కాలనీకి చెందిన మేకల రజినిని నియమిస్తూ ఐసీడీఎస్ అధికారులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతులమీదుగా నియామక పత్రం అందజేశారు. కొంతకాలంగా ఖాళీగా ఉన్న పోస్టుకు 8 మంది దరఖాస్తు చేసుకోగా అన్ని అర్హతలు కలిగిన రజినిని జిల్లా అధికారులు ఎంపిక చేసినట్లు సీడీపీఓ కవిత తెలిపారు.

కళాకారులను ఆదుకోవాలి

చిట్యాల : గ్రామాల్లో పనిచేస్తున్న కళాకారులకు డబుల్ బెడ్ రూం ఇళ్లతోపాటు రుణాలు అందజేసి ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు శేపూరి రవీందర్ కోరారు. చిట్యాలలో బుధవారం నిర్వహించిన కళాకారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు, ఆర్టిస్టులు ముప్ప భగవంతరెడ్డి, గుంటోజు శ్రీను, నరేష్, ఇమ్మడి విజయ్, శివరాత్రి కొండల్, రావుల వెంకన్న, పాకాల దినేష్ పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మాఘమాసం, భీష్మ ఏకాదశి సందర్భంగా బుధవారం విద్యార్థులకు విష్ణు సహస్రనామ, అచ్యుతాష్టకం పోటీలు నిర్వహించారు. పట్టణంలోని పలు పాఠశాలలకు చెందిన 70 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ఆర్గనైజర్ సేవాలాల్‌నాయక్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీ.శశిధర్, నెహ్రూ, ఉమేష్‌శర్మ, అనంతరాములు, లలితమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అంశాల స్వామి కుటుంబానికి ఆర్థికసాయం


నగదు అందిస్తున్న డాక్టర్ ఏఎస్.నారాయణ

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన అంశాల స్వామి ఆదివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఏఎస్.నారాయణ మంగళవారం గ్రామానికి చేరుకుని స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వామి తండ్రి సత్యనారాయణకు రూ.10వేలు అందజేశారు.

బేటీ పడావో- బేటీ బచావో

నార్కట్‌పల్లి : బేటీ పడావో- బేటీ బచావో కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని అక్కెనపల్లి పరిధిలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలి ఆధ్వర్యంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, లింగ వివక్ష, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై సూపర్‌వైజర్ అంజలి అవగాహన కల్పించారు. అదేవిధంగా నెమ్మాని హైస్కూల్‌లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాఘప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు కరుణరెడ్డి, ప్రభావతి, లక్ష్మి పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడిగా చిరంజీవి



మునుగోడు : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడిగా కచలాపురం గ్రామానికి చెందిన పండుగ చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మునుగోడు ఎంపీడీఓ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర నాయకుడు బొల్లగొరి రవి సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా జనిగల సైదులు, గౌరవ సలహాదారుడిగా పగిళ్ల పరమేష్, కార్యదర్శిగా పెరమాండ్ల శ్యామల, కోశాధికారిగా పగిళ్ల సైదులు, ఉపాధ్యక్షులుగా వీరమళ్ల స్వరూప, పగిళ్ల సుదర్శన్, సహాయ కార్యదర్శులుగా దేశిడి సైదులు, బాలగోని ధనలక్ష్మి, సంయుక్త కార్యదర్శిగా ఈద సుదర్శన్‌లను ఎన్నుకున్నారు.

రైతు సంఘంలో చేరాలి

మర్రిగూడ : రైతాంగ సమస్యలపై సమరశీల పోరాటం నిర్వహిస్తున్న తెలంగాణ రైతు సంఘంలో కౌలు రైతులందరూ చేరాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండా శ్రీశైలం కోరారు. బుధవారం మేటిచందాపురం పరిధిలోని ఇందుర్తిలో ప్రజాసంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్న రవి, సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, గిరి వెంకటయ్య, గడగోటి వెంకటేష్, దుర్గమ్మ, రామచంద్రం పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు నూతన కళ

- మన ఊరు- మన బడి కార్యక్రమంలో అభివృద్ధి చేసిన పాఠశాలలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు
- కార్పొరేట్ తరహాలో వసతులు


కతాల్‌గూడలోని పాఠశాలలో బెంచీలపై కూర్చున్న ఎమ్మెల్యే కంచర్ల, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా, డీఈఓ భిక్షపతి, విద్యార్థులు


నార్కట్‌పల్లి : ఎల్లారెడ్డిగూడెంలో పాఠశాలను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


కట్టంగూర్ : రామచంద్రాపురంలో ప్రాథమిక పాఠశాలను ప్రారంభిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


మునుగోడు : లక్ష్మీదేవిగూడెం పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

నల్లగొండ : మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తుండడంతో పాఠశాలకు మహర్దశ వచ్చిందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని పద్మానగర్ కాలనీలో ఎంకేవీ పద్మానగర్ ప్రాథమిక పాఠశాలను, కతాల్‌గూడలోని ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తాతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణాచారి, డీఈఓ భిక్షపతి, ఎంఈఓలు నర్సింహ, హెడ్‌మాస్టర్లు ధమనేశ్వర్ రావు, తరాల పరమేష్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

నల్లగొండ రూరల్ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు సీఎం కృషి చేస్తున్నారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా బుధవారం కనగల్ మండలంలోని బుడుమర్లపల్లి, కాశవారిగూడెం ప్రాథమిక పాఠశాలలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు పార్వతమ్మజానయ్యగౌడ్, హుస్సేన్‌బీలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మన ఊరు–మన బడితో వసతుల మెరుగు

మన ఊరు–మన బడి కార్యక్రమంలో కనగల్ మండలం బుడుమర్లపల్లి ప్రాథమిక పాఠశాలను రూ. 6లక్షల వ్యయంతో ఆధునీకరించారు. మరుగుదొడ్లు, తాగునీటి వసతి, మధ్యాహ్న భోజనం చేసేందుకు గ్రీనరీ గార్డెన్ ఏర్పాటు చేశారు. తరగతి గదుల్లో డెస్క్ బెంచీలను ఏర్పాటు చేశారు. స్పష్టంగా కనిపించేందుకు గ్రీన్ బోర్డు ఏర్పాటు చేశారు. పాఠశాలలో పచ్చిక గడ్డితోపాటు ఆక్సిజన్ ఇచ్చే మొక్కలను నాటారు. కాశివారిగూడెం పాఠశాలలో కూడా ఇవే వసతులు కల్పించారు.

రామగిరి(నల్లగొండ) : మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మన ఊరు –మన బడి కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండలంలోని కాశవారిగూడెం గ్రామంలో అభివృద్ధి చేసిన పాఠశాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు రూ. 10 లక్షల నిధులతో కాశవారిగూడెం పాఠశాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మీలింగారావు, డీఈఓ భిక్షపతి, ఎంఈఓ అరుంధతి, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ హుస్సేన్ బీ, ప్రధానోపాధ్యాయుడు దేవగిరి రాజబాబు, ఉపాధ్యాయుడు శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

నార్కట్‌పల్లి : ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మౌలిక సదుపాయలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. మన ఊరు -మన బడి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం పాఠశాలలో రూ.28 లక్షలతో, నార్కట్‌పల్లిలోని ప్రాథమిక పాఠశాలలో రూ.36 లక్షలతో మరమ్మతులు చేశారు. బుధవారం ఆయా పాఠశాలలను అడిషనల్ కలెక్టర్ కుష్బూగుప్తాతో కలిసి వారు ప్రారంభించి మట్లాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, సర్పంచ్‌లు మేడి పుష్పలతశంకర్, శ్రవంతివెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, పావనిశ్రీధర్, ఎంపీడీఓ యాదగిరి, తహసీల్దార్ మురళీమోహన్, బొబ్బలి మల్లేషం, విష్ణు, చాంద్‌పాష ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

కట్టంగూర్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో రూ.9.70 లక్షలతో మరమ్మతులు చేపట్టిన ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం అదే గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, సర్పంచ్ సూరారపు ప్రియాంకగణేశ్, ఎంపీటీసీ నల్లమాద వీరమ్మసైదులు, ఎంపీడీఓ పి.సునిత, ఏఈ వెంకటనర్సయ్య, ఎంఈఓ మేక నాగయ్య, ఎస్ఎంసీ చైర్మన్ నీలం సాయిలు, హెచ్ఎం కొండ శంకర్, ఉపాధ్యాయులు జ్యోతి, వసంత, సీఆర్‌పీ సత్యనారాయణ ఉన్నారు.

రామచంద్రాపురం పాఠశాల

మండలంలో మన ఊరు–మన బడి కార్యక్రమం కింద 13 ప్రాథమిక, 5 ఉన్నత పాఠశాలలు ఎంపిక య్యాయి. వీటిలో గార్లబాయిగూడెం, రామచంద్రాపురం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల పనులు పూర్తయ్యాయి. బుధవారం రామచంద్రాపురం ప్రాథమిక పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. రామచంద్రాపురం పాఠశాలలో కార్పొరేటు తరహాలో సౌకర్యాలు సమకూరాయి. తరగతి గదుల మరమ్మతులు, విద్యుత్ సౌకర్యం, ప్రహరీ, మరుగుదొడ్లు, మూత్రశాలలు, నీటి వసతి, గ్రీన్ చాక్ బోర్డులు, గోడలకు పెయింటింగ్ వంటి సౌకర్యాలు కల్పించారు.

నాణ్యమైన విద్య అందించడమే కేసీఆర్ లక్ష్యం

మునుగోడు : రాష్ట్రంలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం ప్రాథమిక పాఠశాలను రూ. 9.16 లక్షలతో అభివృద్ధి చేయగా ఆ పాఠశాలను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అదే కాలనీలో రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, ఈఈ తిరుపతయ్య, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపీటీసీలు ఈద నిర్మలశరత్ బాబు, బొడ్డు శ్రావణినాగరాజుగౌడ్, పోలగోని విజయలక్ష్మిసైదులు, కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీక్, డీఈ రఘుపతి, ఎంపీడీఓ జానయ్య, తహసీల్దార్ కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు గుర్రం సత్యం, నకరకంటి పద్మ యాదయ్య, జాజుల పారిజాతసత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, ఐతగోని విజయ్‌గౌడ్, రావిరాల కుమారస్వామి పాల్గొన్నారు.

లక్ష్మీదేవిగూడెం పాఠశాల..

మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం ప్రాథమిక పాఠశాలకు మరమ్మతులు చేపట్టడంతో నూతన కళ సంతరించుకుంది. పాఠశాల స్లాబ్‌కు మరమ్మతులు చేయడంతోపాటు నూతన మరుగుదొడ్లు, మంచి నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, పాఠశాలకు ప్రహరీ నిర్మించి, గోడలకు అందంగా రంగులు వేయించారు.


కట్టంగూర్ : రామచంద్రాపురం పాఠశాల


రామచంద్రాపురం పాఠశాలలో నిర్మించిన నల్లాలు


మునుగోడు : లక్ష్మీదేవిగూడెం పాఠశాల


కతాల్‌గూడలోని మన బస్తీ- మన బడి..



తిప్పర్తి మండలంలోని కాశవారిగూడెం ప్రాథమిక పాఠశాలలో వాష్ ఏరియా, బెంచీలు


కనగల్ మండలంలోని బుడుమర్లపల్లి పాఠశాల


పాఠశాలలో బెంచీలపై కూర్చున్న విద్యార్థులు

విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం



మన ఊరు–మన బడి ద్వారా మా పాఠశాలలో కొత్త ఫర్నిచర్ ఏర్పాటు చేశారు. పిల్లలు అన్ని సౌకర్యాలు ఉంటాయి కాబట్టి సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. తాగు నీరు, టాయిలెట్స్, విద్యుత్, ఫ్లోరింగ్, వాష్ ఏరియా, రంగులు వేయించారు.

-దేవగిరి రాజబాబు, ప్రధానోపాధ్యాయుడు, కాశవారిగూడెం, తిప్పర్తి మండలం

పాఠశాల ఆకర్షణీయంగా ఉంది



కూర్చోవడానికి కొత్త ఫర్నిచర్ ఆకర్షణీయంగా ఉంది. గతంలో తాగు నీరు, టాయిలెట్స్ సమస్య ఉండేది ఇప్పుడు లేదు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతిరోజు పాఠశాలకు రావాలనిపిస్తోంది.

-షేక్ మదీనా, 5వ తరగతి, కాశవారిగూడెం, తిప్పర్తి మండలం

దేవాలయంలా ఉంది



మన ఊరు–మన బడి కార్యక్రమంలో మా పాఠశాల దేవాలయంగా మారింది. అన్ని రకాల వసతులు కల్పించారు. గ్రీన్‌బోర్డు, ఐరన్ డెస్క్ బెంచీలపై కూర్చోబెట్టి బోధిస్తున్నారు. అదనంగా మరో మూడు తరగతి గదులు నిర్మించాలి.

-రేఖల అనిల్, 5వ తరగతి, ఎంపీపీఎస్ రామచంద్రాపురం, కట్టంగూర్ మండలం

అన్ని వసతులు సమకూర్చాం



ప్రభుత్వం ఇచ్చిన రూ.6లక్షలకు తోడు సొంతంగా కొంత ఖర్చు చేసి పాఠశాల, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీని ఆధునీకరించా. విద్యార్థులకు, అధ్యాపకులకు అన్ని వసతులు సమకూర్చాం. ఆకట్టుకునేలా గ్రీనరీ ఏర్పాటుచేశాం.

-పార్వతమ్మ, బుడుమర్లపల్లి సర్పంచ్ కనగల్ మండలం

వైభవంగా లక్ష్మీనారాయణస్వామి కల్యాణం


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న పురోహితుడు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం స్వామివారి కల్యాణాన్ని ఆలయ పూజారి శ్రీరామదుగు శర్మ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, మండపస్థాపనం, పందిరి పూజ, గోపూజ, పారాయణం, గరుడముద్ద కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. జెడ్పీటీసీ తరాల బలరాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, ఆలయ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి కోమటి నర్సింహ, గౌరవ అధ్యక్షుడు మీలా వేణుమాధవ్, గుండు వెంకన్న, కోమటి భాస్కర్, కాపుగొంటి గోపి, కడారి మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, ఇల్లెందుల గోపి, శ్రీరామ వీరేశం, కృష్ణవేణి, రెడ్డిపల్లి వీరస్వామి, అశ్విన్‌కుమార్ ఉన్నారు.

శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో తులసీదళ పుష్పార్చన

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని వీటీ కాలనీలో గల శ్రీదేవి భూదేవి సహిత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం తులసీదళ యుత పుష్పార్చన నిర్వహించారు. వేద పండితులు ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పంచాయతన చంద్రమౌళీశ్వర అర్చనలు నిర్వహించారు. 108 కళశాలతో స్వామివారికి అభిషేకాలు చేశారు. వేడుకల్లో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రమణచారి, ఏచూరి భాస్కర్, పురుషోత్తం, గోపాలకృష్ణ, నూకల జైపాల్‌రెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు

నకిరేకల్ : శ్రీమద్భగవద్గీత మందిర 25వ వార్షిక బ్రహ్మోత్సవాలు నకిరేకల్‌లో బుధవారం ముగిశాయి. శ్రీ పరమాత్మానందగిరి స్వామి, శ్రీ శంకరానందగిరి స్వామి మూడు రోజులుగా జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు ప్రవచనాలు వినిపించారు. ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ పాల్గొని గీతామందిరంకు రూ.50 విరాళం అందజేశారు. మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ ఉమారాణికృష్ణమూర్తి, గీతా మందిర అధ్యక్షురాలు వీర్లపాటి జయమ్మ అంతయ్య, కార్యదర్శి మిట్టపల్లి యాదగిరి, కోశాధికారి వీర్లపాటి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రజా సంఘాల ధర్నా

నల్లగొండ టౌన్ : అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 3న స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఐద్వా పట్టణ కార్యదర్శి అరుణ, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్ తెలిపారు. బుధవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన ప్రజాసంఘాల సమన్వయ సమావేశంలో వారు మాట్లాడారు.

విద్యానగర్‌లో అమృత్ పార్క్ ప్రారంభం


పార్కులో స్థానికులతో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యానగర్ అమృత్ పార్క్‌ను బుధవారం మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్క్‌లో వాకింగ్ ట్రాక్‌తో పాటు పిల్లలకు వివిధ రకాలు ఆట వస్తువులను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమిషనర్ కె.వీ. రమణాచారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నకిరేకల్ : మున్సిపాలిటీలోని 8వ వార్డుకు చెందిన పలువురు నాయకులు బుధవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో గండమళ్ల సంజయ్, సందీప్, శ్రీనాథ్, పెరుమాళ్ల నరేష్, పట్టేటి నరేష్, నగేష్, సైదులు, సింగం మహేష్, గండమల్ల స్వప్న, జానకమ్మ తదితరులు ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ముదిరాజ్ సంక్షేమ సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆ సంఘం ప్రతినిధులు బుధవారం నార్కట్‌పల్లిలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే భవన నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కావలి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి బుట్టి పురుషోత్తం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అర్రూరి శ్రీశైలం, రామకృష్ణారెడ్డి, ముత్యాలు, నాతి శ్రీను, పిట్టల స్వామి, వెంకటేశం, బాష, యాదయ్య పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత



క్రీడా సామగ్రి అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

శాలిగౌరారం : మండలంలోని ఇటుకులపహాడ్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ సహకారంతో స్థానిక సర్పంచ్ అల్లి సైదులు సమకూర్చిన రూ. 30 వేల విలువ గల క్రీడా సామగ్రిని సర్పంచ్‌తో కలిసి లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ యానాల మోహన్‌రెడ్డి విద్యార్థులకు అందజేశారు. జోనల్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, శాలిగౌరారం అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దునుక వెంకన్న, ప్రతినిధులు వెంకటాచారి, చిరబోయిన శ్రీనివాసులు, రాంమ్మూర్తి, దామెర్ల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు నోముల ఏడుకొండలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడ్జెట్ వాయిస్

దీర్ఘకాలిక లక్ష్యాల సాధన దిశగా బడ్జెట్



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ దీర్ఘకాలిక లక్ష్యాల సాధన దిశగా ఉంది. సేంద్రియ వ్యవసాయం అభివృద్ధికి అధిక నిధులు కేటాయింపు జరిగింది. పర్యాటక, పర్యావరణ అనుకూల అంశాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఆదాయ పన్ను మినహాయింపు మధ్య తరగతి, వేతన జీవులకు ఊరట కలిగిస్తుంది. ద్రవ్య లోటు 6.4 శాతం నుంచి 5.9 శాతానికి తగ్గించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ప్రజలపై రుణాలు, అప్పుల భారం తగ్గకపోవడం లోటుగానే భావించవచ్చు.

– డాక్టర్ బాల శ్రీనివాస్, ఆర్థిక నిపుణుడు

విద్య, వైద్య రంగానికి దక్కని ప్రాధాన్యం



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యా, వైద్య రంగాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదు. దేశ వ్యాప్తంగా ఏకలవ్య మోడల్ స్కూల్స్ ఏర్పాటు అభినందనీయమం. విద్య, వైద్య రంగాలకు తక్కువ నిధులు కేటాయింపు వల్ల సబ్‌కా భారత్ సబ్‌కా వికాస్ సాధ్యంకాదు.

– డాక్టర్ శీలం యాదగిరియాదవ్, ఎన్జీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్

రైతు సంక్షేమానికి నిధులు కేటాయించడం హర్షణీయం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు, రైతు సంక్షేమం కోసం ఇరవై లక్షల కోట్ల రూపాయలను కేటాయించడం హర్షణీయం. మధ్యతరగతి కుటుంబాలకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశారు.

– గోలి మధుసూధన్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు

నేడు బీజేపీ సమావేశం

నల్లగొండ టూటౌన్ : బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జి.విజయరామరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్. గంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్‌లు హాజరవుతారన్నారు. మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, పార్టీ నాయకులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఇద్దరికి తీవ్రగాయాలు

నకిరేకల్ : బైక్ అదుపుతప్పి కింద పడడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన నకిరేకల్‌లో బుధవారం చోటు చేసుకుంది. నకిరేకల్‌కు చెందిన రామాచారి, మంగళపల్లికి చెందిన కందికంటి నర్సింహ ఇద్దరు స్కూటీపై వెళ్తున్నారు.ఈ క్రమంలో వాసవీనగర్ వద్ద ఒకేసారి పందులు గుంపు రోడ్డు మీదకు రావడంతో అదుపుతప్పి కిందపడ్డారు. అదే సమయంలో అటు నుంచి వెళ్తున్న బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని వారిని తన వావనంలో స్థానిక ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

నల్లగొండ టూటౌన్ : సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రత ఉంటుందని వన్‌టౌన్ సీఐ గోపి అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని శాంతినగర్‌లో శ్రీ వెంకటేశ్వర అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మాజీ కౌన్సిలర్ నూకల వెంకట్‌నారాయణరెడ్డి, ఎ.నగేష్, బి.రాయపురెడ్డి, లింగస్వామి, జ్యోతి, అశోక్‌రెడ్డి, గోపయ్య, వెంకటేశ్వర్‌రావు, వంగాల అలివేలు, రమేష్‌రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


ఈ కేవైసీ చేయిస్తున్న బీజేపీ నాయకులు

చిట్యాల : కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు శేపూరి రవీందర్ కోరారు. ఆయుష్మాన్ భారత్ జన్ ఆరోగ్య యోజనలో భాగంగా బుధవారం చిట్యాల మున్సిపాలిటీలోని శివనేనిగూడెం(ఒకటో వార్డు)లో లబ్ధిదారులకు ఈకేవైసీ చేయించే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, బీజేవైఎం జిల్లా నాయకుడు గుండాల నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, జిట్ట కృష్ణ, ఇమ్మడి విజయ్, లింగయ్య, సందీప్ పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా ఉంటా

నల్లగొండ రూరల్ : పేద కుటుంబాలకు చెందిన పిల్లలను ఆర్‌కేఎస్ ఫౌండేషన్ ద్వారా చదివించి అండగా ఉంటానని బీఆర్ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజుయాదవ్ అన్నారు. బుధవారం కనగల్, నల్లగొండ మండలాల్లో పలువురు మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి దాహన సంస్కారాల ఖర్చులకు రూ 10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కనగల్ మండల కేంద్రంలోని రాయల లక్ష్మమ్మ, నల్లగొండ మండలంలోని దోనకల్ గ్రామంలో కొత్తపల్లి ఎల్లమ్మ, పారెపల్లిగూడెంలో ఆలకుంట్ల వెంకులు మృతి చెందగా వారి మృతదేహాలకు నివాళులర్పించారు.